19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 03 మే 2025 పేజీలు : 8

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 :** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని మే 1వ తేది నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఎస్పీ మాట్లాడుతూ సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. కావున జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల



పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## రెవెన్యూలో ఆపరేటర్లదే హవా

ఆపరేటర్ల ఆధీనంలోనే ఆన్‌లైన్ వ్యవహారాలు









**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 :** ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు వివిధ సేవలను పారదర్శ కంగా అందించడానికి వీలుగా ఆన్ లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టగా జిల్లాలోని కొందరు డాటా ఆపరేటర్లు, తహసీల్దార్లు, ఆర్డివో, జిల్లాస్థాయి అధికారుల అనుమతులు లేకుండానే జిల్లాలో డిజిటిల్ కీ లను వినియోగించి అప్రూవల్ ఇస్తూ పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్, విరాసత్, నాలా కన్వేర్షన్, టిఎం-33 ఆప్షన్ వచ్చిన దరఖాస్తులు, మిస్సింగ్ సర్వే నంబర్లు, పివోబీలు, విస్తరణ కరెక్షన్ వంటి సిటిజన్ ఆర్జీలను తహసీల్దార్లు, ఆర్డివోల ముందు ఉంచాల్సిన ఆపరేటర్లు మీసేవా నిర్వహకులు, ఆన్ లైన్ సెంటర్ల వారితో, పైరవీకారులతో చేతులు కలిపి తమకు నచ్చినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలోని జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, మల్లాపూర్, రాయికల్,ఇబ్రహీంపట్నం, వెల్లటూర్, కొడిమ్యాల, మెట్ పల్లి ప్రాంతాల్లో ఆపరేటర్లు పలు రకాల సేవల -2లో

## సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి

◆సైబర్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 :** సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురైన 102 మొబైల్ ఫోన్లను ( సుమారు 20 లక్షల విలువగల ) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ను ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుం దని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం




జరగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 986 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగింద న్నారు. సిఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే 2లో

## ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

◆ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు
◆ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి
◆నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
◆రెవెన్యూ శాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 :** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్పిలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు 2లో

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 02 :** నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పదిర గ్రామ కాంగ్రెస్ కమిటి సభ్యులు పేర్కొనడం జరిగింది.లబ్ధిదారులు:-పదిర గ్రామానికి చెందిన కంబాల రాజవ్వ 35000,కె.లక్ష్మి 25000,జవాజీ రాజు 10000 ,మొత్తం 70,000 చెక్కులను లబ్దిదారులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందచేయడం జరిగింది.చెక్కులు పొందిన లబ్దిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ విప్ & వేములవాడ శాసన సభ్యులు, శ్రీ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కెకె మహేందర్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## సిఈఐఆర్ అప్లికేషన్...

**మొదటి పేజీ తరువాయి...**సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్, సిఈఐఆర్ టీం ఆర్ఎస్ఐ కృష్ణ ,హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ లు అజర్ యాకూబ్,మల్లేశంలను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు.సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు. అజ్ఞాత వ్యక్తుల కు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , ఆర్ఎస్ఐ కృష్ణ, సిఈఐఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్ అజర్,మల్లేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు 600...

**మొదటి పేజీ తరువాయి....**చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు.ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల కలెక్టరేట్ నుండి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ పార్వతి కోటేశుల కళ్యాణం

### -పట్టువస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 02 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరి తీరంలో శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి వారి కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి వారి కళ్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఆలయం ఆరు బయట ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శ్రీపార్వతిపరమే శ్వరుల ఉత్సవ విగ్రహాలనుంచి వేదబ్రాహ్మణోత్తముల మంత్రోశ్చ రణలమధ్య స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా జరిపించారు.ప్రతియేట శంకరజయంతి వైశాఖ శుద్ధ పంచమిన స్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది .చుట్టు ప్రక్క గ్రామాలప్రజలే కాకుండా సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి కళ్యాణాన్ని వీక్షించడానికి వస్తుంటారు. కళ్యాణమహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే అడ్లూరికి ఆలయఈఓఆధ్వర్యం లో అర్చకులు పూర్ణకుంభ స్వాగ తం పలుకగా ఆద్యంతం భక్తుల తోపాటు కూర్చొని స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు విప్ అడ్లూరిని శాలువాతో సన్మానిం చి తీర్థ ప్రసాదాలు అందించారు.కళ్యాణ మహోత్సవం లోపాల్గొన్న భక్తులకు వల్లంపహాడ్ కు చెంది న అంబటి అనూషా, రవీందర్ రావు కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.







# రెవెన్యూలో ఆపరేటర్లదే హవా

**మొదటి పేజీ తరువాయి....**కోసం అప్రూవల్ చేయడానికి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఆపరేటర్లు వివిధ సేవల గురించి వచ్చే వారి నుండి ప్రతి పని ఒక రేటు ఫిక్స్ చేసుకొని లక్షల్లో ఆర్జిస్తున్నట్లు విమర్శలున్నాయి. ఆపరేటర్లు తమకు నచ్చిన, బేరం కుదర్చుకుంటున్న మీసేవా నుండి వచ్చిన వివిధ రకాల సర్వీస్ ఆర్జీలను పలు సందర్భాల్లో తహసీల్దార్లు, ఆర్డీవోల డిజిటల్ కీ లను వారికి తెలియకుండానే వినియోగిస్తున్నారని సమాచారం.

**అధికారులు, ఆపరేటర్లు కుమ్మక్కు...**

తహసీల్ కార్యాలయాల్లో పని చేసే ఆపరేటర్లు అధికారులతో కుమ్మకై ఏ పని కూడా డబ్బులు తీసుకోనిదే పనులు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. తహసీల్ కార్యాలయాల్లో పని చేస్తున్న ఆపరేటర్లను ఇటీవలే ఉన్నతాధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. అయితే ఆపరేటర్లు బదిలీ అయిన తర్వాత కూడా పైరవీకారులు, మీసేవా నిర్వహకులు, ఆన్లైన్ సెంటర్ల నిర్వహకులు, మండలాల్లోని కొందరు నాయకులతో తమకున్నా పరిచయాలతో బదిలీపై వచ్చిన ఆపరేటర్లు ఒకరికొకరు సహాయం చేసుకుంటూ. ఇంతకుముందు వారు పని చేసిన మండలాల్లో పనులు చక్కబెట్టేందుకు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలున్నాయి.

**బయట స్లాట్ బుకింగ్ చేస్తే నో రిజిస్ట్రేషన్....**

భూముల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే రైతులు బయట స్లాట్ బుక్ చేసుకొని వస్తే ఆపరేటర్లు కుంటి సాకులు చెబుతూ స్లాట్లను రద్దు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. స్లాట్ బుకింగ్ కు సదరు ఆపరేటర్ వద్దనే చేయించుకోవాలని, స్లాట్ బుకింగ్ కు ప్రభుత్వం రూ.200 ఫీజు చెల్లించాలని నిర్ణయిస్తే రూ.1000 నుండి 2000 వరకు ఆపరేటర్లు వసూలు చేస్తున్నట్లు, ఆపరేటర్లు అధికారులతో మాట్లాడి వ్యవహారాన్ని చక్కదిద్దిన తర్వాతనే రైతుల భూములు రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. 10 గుంటల లోపు వ్యవసాయభూమి రిజిస్ట్రేషన్ చేయడం వీలు కాదని సాకులు చెబుతూ, గుంటకు రూ.10 వేల వరకు వసూలు చేస్తూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవలే జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామ పంచాయితీ పరిధిలో ఓ రైతు తన మనువడికి భూమి సెల్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ కోసం వెళ్లగా, మునవడికి సెల్ డీడ్ తో రిజిస్ట్రేషన్ చేయడం వీలుకాదని చెప్పి ఆ తర్వాత రిజిస్ట్రేషన్ చేయాలంటే రూ.3లక్షలకు ఒప్పదం కుదుర్చుకొని, ఆపరేటర్కు రూ.1లక్ష ఫోన్ పే ద్వారా చెల్లించి, మరో రెండు లక్షలను నగదు రూపంలో అందించినట్లు తెలిసింది. అయితే ఈ వ్యవహారం స్థానిక ఓ ప్రజాప్రతినిధి, అధికార పార్టీకి చెందిన మండలస్థాయి నాయకుని దృష్టికి వెళ్లడంతో వారు వివరాలు సేకరించి ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# కోను"గోలు మాల్ "



**-కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కరువు**
**-చెట్ల కింద నిరీక్షణ,**
**-కొనుగోళ్లలో అడ్డగోలుగా కోతలు**
**-క్వింటాలుకు5.20 కిలోల వరకు కటింగ్**
**-పట్టించుకోని అధికార యంత్రాంగం**
**-నిండా మునుగుతున్నా పట్టించుకునేవారు కరువు**
**-కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (02) :** రైతులు పండించిన ధాన్యం లో తేమ,తాలు,ఇతరత్రా వ్యర్థాలు ఉండకుండా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఏక్యూ పేరిట కొన్ని నిబంధనలు విధించింది.అయితే,ప్రస్తుత కొనుగోళ్లలో తేమ శాతం మాత్రమే చూస్తూ తాలు, ఇతరత్రా వ్యర్థాలను తొలగించకుండానే కొనుగోలు కేంద్రాల్లో తూకం వేస్తున్నారు .ఈ పరిస్థితి రైతులకు అనుకూలంగా ఉందని అందరు భావిస్తున్నారు.కానీ, అక్కడే రైతులుదోపిడీకి గురవుతున్నారు. నిజానికి యంత్రాల ద్వారా వరి కోసినప్పుడే తాలు, ఇతర వ్యర్థాలు ఎక్కువగా రాకుండా ఉంటాయి. ఆరబెట్టిన తర్వాత తేమ శాతం వచ్చిందంటే తూకం వేసుకునే స్థితిలోనే ఉంటున్నాయి. ఈ విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకున్న కొందరు మిల్లర్లు ధాన్యం శుభ్రం చేయకున్నా తేమ శాతం చూసుకుని తూకం వేస్తే సరిపోతుందని చెబుతున్నారు. అధికారులు కూడా ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు.నిజానికి ధాన్యంతూకం వేసినపుడు ఒక్క సంచి బరువు మాత్రమే తీసి వేయాలి. కానీ, కొనుగోలు కేంద్రాల్లో అందుకు విరుద్ధంగా జరుగుతున్నది. తరుగు పేరిట దోపిడీ చేస్తుండగా రైతులు నిండా మునగాల్సి వస్తున్నది. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపూర్ గ్రామలలో తిమ్మపూర్ సహకారసంఘం అధ్వర్యంలో,యామపుర్, వేములకుర్తి, కేశాపుర్ ,కోజన్ కోత్తుర్ గ్రామలలో యామపుర్ సహకారసంఘ అధ్వర్యం లో,బర్దిపుర్,ములరాంపుర్, ఎర్దండి, ఇబ్రహింపట్నం,అమ్మకపెట్,డబ్బ గ్రామలలో ఇబ్రహింపట్నం సహకార సంఘం అధ్వర్యంలో ,వర్షకోండ, కోమటికొండాపూర్ గ్రామలలో రైతు ఉత్పత్తి దారుల సంఘం అధ్వర్యంలో, ఫకిర్ కోండాపుర్ ,యామపుర్ గ్రామలలో ఐకెపి అధ్వర్యంలో 16 కోనుగోలు కేంద్ర లు మండలం లో కోనుగోలు చేస్తున్నయి.ఇబ్రహింపట్నం మండలం లోని 17 గ్రామలలో 11 వేల 8 వందల ఎకారలలో దోడ్డు రకం వరిదాన్యం,సుమారు 1వేయ్యి ఎకరాల లో సన్నరకం దాన్యం మెత్తం 12800 లవరకు వరి పండి చగా 60 శాతం కోత జరీగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

**కొనుగోలు కేంద్రాలలో వసతులు కరువు...**

రైతులు పండించిన వరి ధాన్యము ను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా రైతులకు కావలసిన సౌకర్యాలు కొనుగోలు కేంద్రాలలో కనిపించడం లేదు,కోనుగోలు కేంద్ర నిర్వహించేదుకు స్వంత స్థలాలు లేవు, వర్షం వస్తే దాన్యం కాపాడుకోవటానికీ తాటిపత్రలు లేవు,రైతులు కుర్చువటం కోసం స్థలం లేదు,త్రాగు నీరు,ప్రథమ చికిత్స కిట్టు సైతం లేదు.దింతో చెట్ల క్రింద నిరిక్షణ తప్పటం లేదు.

**క్వింటాలుకు 5 .2 కిలోలు అదనపు తూకం...**

ధాన్యం కొనుగోళ్ల సమయంలో ప్రతి బస్తా(40 కిలోల)కు 2.200 కిలోల చొప్పున క్వింటాల్‌కు 5.50 కిలోల వరకు అదనంగా తూకం వేస్తున్నారు.అందులో గన్నీ బ్యాగు బరువు 200 గ్రాములు కాగా, క్వింటా లుకు 500 గ్రాములు ఉంటుంది. కానీ, క్వింటాలుకు 5 కిలోలు తరుగు పేరిట దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.సింగిల్ విండోలు, ఐకేపీ, డీసీఎంఎస్, హాకా.. నిర్వాహకులు ఎవరైనా, కేంద్రం ఏదైనా తరుగు పేరిట దోపిడీ జరుగుతూనే ఉన్నది.

**కొనుగోలు కేంద్రం ఏదైన తప్పని దోపిడీ...**

ప్రస్తుత సీజన్‌లో పీఏసీఎస్‌లు, ఐకేపీ,ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు ఎవరైనా, కేంద్రం ఏదైనా ఒకే రీతిలో రైతులను దోచుకుంటున్నారనే ఆరోపణ లు వస్తున్నాయి.తాలు, ఇతర వ్యర్థాలు లేకున్నా, ఎఫ్ఏక్యూ నిబంధనలకు అనుకూలంగా ఉన్నా ఈ దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. రైతులు అడిగితే ధాన్యం శుభ్రం చేసి ఇవ్వాలని కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు.ఈ శ్రమ ఎందుకని రైతులు నిస్సహాయతను వ్యక్తం చేస్తూ తూకం వేసేందుకు అంగీకరిస్తున్న తీరు కనిపిస్తున్నది.

**కొనుగోలు కేంద్రాలలో రైతులకు తప్పని నిరీక్షణ...**

కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చే రైతులు రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తున్నది. హమాలీల కొరత కూడా కనిపిస్తున్నది. ఒక్కో కేంద్రానికి రోజుకు పది నుంచి పది హేను మంది రైతులు తమ ధాన్యం తీసుకుని వస్తుండగా నలుగురైదుగురు రైతులకంటే ఎక్కువ మందికి సంబంధిం చిన ధాన్యం తూకం వేయలేక పోతున్నారు.ఈ నేపథ్యంలో రైతులకు టోకెన్లు ఇస్తున్నారు.పరిస్థితిని పసిగడు తున్న కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి మామూళ్లు కూడా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ముందుగా వచ్చిన రైతులు ప్రశ్నిస్తే ధాన్యం బాగా లేదనో, ఇంకా తేమ ఉందనో సాకులు చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. ఇక హమాలీ ఖర్చులు కూడా రైతులే భరించాల్సి వస్తున్నది. క్వింటాలుకు 50 చొప్పున హమాలీ తీసుకుంటున్నారు. వీటిని గతంలో ప్రభుత్వమే భరించేది. రైతులు ముందుగా చెల్లించినా తర్వాత వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసేది.

**ఇష్టం వచ్చిన రీతిలో కటింగ్ చేస్తున్నరు**

**నల్ల రమేష్ రెడ్డి రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు**

కొనుగోలు కేంద్రాల్లో రైతుల పండించిన వరి ధాన్యమును రైతుల విక్రయించుకోవడానికి రాగా దాదాపు క్వింటాలు వరి దాన్యం కు 5 కిలోలు తప్పతాలు పేరిట కడుత చేస్తున్నరు. రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది.

**కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు కరువు**

**క్యాతం రాజు రైతు యామపుర్**

కొనుగోలు కేంద్రాలలో పండించిన ధాన్యం విక్రయించుకోవాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉంది వర్షం వస్తే ధాన్యాన్ని రక్షించుకోవడానికి తాటిపత్తర్లు లేవు, కొనుగోలు కేంద్రాలలో కూర్చోవడానికి స్థలాలు సైతం లేవు. అధికారులు దృష్టి సాధించాలి.

**నాణ్యమైన ధాన్యం తెచ్చి గిట్టుబాటు ధరలు పొందాలి**

**అకు రాజ్ కుమార్ వ్యవసాయ అధికారి ఇబ్రహింపట్నం**

రైతులు తమ పండించిన వరి ధాన్యాన్ని దలారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయాలు చేసెందుకు 17 తేమశాతంతో ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరను పొంది. నేరుగా డబ్బులు ఖాతాలోకి వచ్చేలా చూసుకోవాలి.

**కొనుగోలు కేంద్రాల్లో వసతులు ఉండేలా చూసుకోవాలి**

**ప్రసాద్ తహశీల్దార్ ఇబ్రహింపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన తాలు తప్ప తొలగించే యంత్రాలు, రైతులు ప్రమాద చికిత్స కోసం ప్రథమ చికిత్స కిట్టు, త్రాగునీరు, టెంట్ సౌకర్యం,తాలిపాన్ ల ఏర్పాటుచేసి విక్రయాలు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.



## ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించాలి

**-డీఆర్డీఏ పీడీకి ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి**



**జగిత్యాల ప్రతినిధి మే 02 :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మాకు గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు జగిత్యాల పిడి రఘు వరణ్ కు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు.పీడీ స్పందిస్తూసంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి తొందరలోనే జీతాలు వచ్చేలా చూస్తానని తెలియజేశారని రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి రోజు జాబ్ కార్డు కలిగిన కూలీలను ఉపాధి పనులకు తీసుకెళ్లి పనులు చేస్తూ, రికార్డులు రాస్తూ ప్రభుత్వ పథకాన్ని సాధ్వినియోగం చేయడానికి ఎండకు, వానకు, చలిని భరిస్తూ గుట్టల్లో, చెరువుల్లో, కుంటల్లో బాధ్యతగా పనిచేయిస్తున్న మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవపోవడం దారుణమన్నారు.ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకుని వెంటనే వేతనాలు చెల్లించాలని రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోన్నం రాజా గౌడ్, గోనపల్లి మహేష్ , లక్మన్, తిరుపతి , రేవతి , జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ కార్యవర్గం పాల్గొనడం జరిగింది.

## జువ్వాడి నర్సింగరావు పరామర్శ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ శ్రీకాంత్ రెడ్డి తండ్రి భూమారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు ఇబ్రహీంపట్నం లోని వారి స్వగృహంలో శ్రీకాంత్ రెడ్డి తండ్రిని పరామర్శించారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రమాదం జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారుఇక్కడ మెట్ పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ బోరిగాం రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కాసిరెడ్డి భాస్కర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి, బండి రాజేష్, గడ్డం శంకర్ రెడ్డి,వెలుముల శ్రీనివాస్, యూత్ నాయకులు ముక్కెర వేణుగోపాల్, యాదవ్, రెబ్బటి రాజశేఖర్,బర్కం మనోజ్ యాదవ్, పవన్, గూడ మంజర్ల రాజు, పిట్ల సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 2 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం భగవత్ రామానుజుల వారి 1008 తిరునక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజల వారి విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి పుష్పాలతో అష్టోత్తర నామాలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అర్చకులు నాగరాజు రమేష్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### ఘనంగా ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ

# మహమ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలు

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 02 :** మెట్ పల్లి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు వేడుకలు పట్టణం లో నిర్వహించారు. మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ



పంపిణీ కార్యక్రమం చేశారు. ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగంవిజయ్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్ సహాయ కార్యదర్శి పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్,కార్యవర్గ సభ్యులు, మహ మ్మద్ అఫ్రోజ్ ,పానిగంటి మహేందర్, కుర్ర రాజేందర్ , కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాష, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**-ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మదు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (02) :**
వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహిం పట్నం మండల విధ్యదికారి బండారి మదు అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని జెడ్పి హెచ్ఎస్ ఇబ్రహీంపట్నం ,జడ్పిహెచ్ఎస్ గోధూర్ పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆరు నుండి 9వ తరగతి విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరమును శుక్రవారం మండల విద్యా ధికారి బండారి మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు గురుకుల పాఠశాలలో చదివే ఏ విద్యార్థి అయినా ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనవచ్చున్నరు. కావున మండలంలోని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వేసవి శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకొని విద్యార్థినీ విద్యార్థుల యొక్క నైపుణ్యతలను పెంపొందించ డానికి తోడ్పాటు అందించాలని కోరారు. ఇట్టి వేసవి శిక్షణ శిబిరము లో వేద గణితము స్పోకెన్ ఇంగ్లీష్ యోగ స్పోర్ట్స్ బేసిక్ మ్యాథమెటిక్స్ నేర్పించబడును కావున సద్వినియోగం చేసుకొగలరు. ప్రారంభోత్సవంలో గోధూర్ గ్రామ మాజీ సర్పంచ్ సోమా ప్రభాకర్,ఇబ్రహీంపట్నం మండలం మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వరి, కోటగిరి వెంకటస్వామి, నాయకులు జాజల జగన్ రావు,ఏఏపిసి చైర్పర్సన్ వోల్లాల సునీత, బండి రాజేష్, బురం సంజీవ్, బొమ్మన చిన్నయ్య, గుగ్రాల ప్రేమ్ కుమార్ ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-భక్తులకు అన్నదాన కార్యక్రమం**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యణం శుక్రవారం ఘణంగ జరిగింది. అర్చకులు నగున్నురి వెంకటేశ్వర చార్యులు, రామనుజం ప్రేంకుమార చార్యులు చేతులు మీదుగా ఉదయం ఎనిమిది గంటలకు గోదావరిజలలు, పంచామృత అభిషేకాలు స్వామి వారికీ నిర్వహించిన అనంతరం, నిత్యస్వస్తి వచనం,యజ్ఞముపూర్ణాహుతి కార్యక్రమం అనంతరం వెంకటేశ్వర స్వామి అలివేలుమంగా పద్మావతి అమ్మవారు గ్రామ ప్రదక్షణ ఎదుర్కోలు మహొత్సవం అనంతరం కల్యాణ మండపంలో అలివేలుమంగమ్మ, పద్మావతి శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి వారికీ అర్చకులు చేతుల మీదుగా కళ్యాణం జరిగింది.అన్నదాత దివకోండ సునీల్ రావు – రత్నకుమారి దంపతుల కుంటుబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరిగింది, అలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వ కుంట్ల డాక్టర్ సంజయ్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు లు పాల్గొని ప్రత్యేక పుజలు నిర్వహించారు.రాత్రికి స్వామి వారి రథము గ్రామంలో ఊరేగింపు ప్రదక్షిణ,అనంతరం అర్చకులకు పండితులకు సన్మాన మహొత్సవ కార్యక్రమం జరుగింది.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు , వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి, గంగాధర్, బుమారెడ్డి ,రమేష్,కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి ,రాజారెడ్డి, రాజన్న, గంగనర్సయ్య, వి డి సి సభ్యులు గోఫిడీ లకపతి రెడ్డి, సుధాకర్, బోడ రమేష్, రాజు, నర్సయ్య , భుమయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 2 :** జగిత్యాల పట్టణంలోని నటరాజ్ చౌరస్తా వద్ద శుక్రవారం ఆర్టిసి బస్సు ఢీకొని పట్టణానికి చెందిన కృష్ణమూర్తి అనే వ్యక్తి మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే కృష్ణమూర్తిని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స అందిస్తున్న క్రమంలో కృష్ణమూర్తి చెందాడు. జగిత్యాల పట్టణ పోలీసులు

**కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.**

**ఎమ్మెల్యే పరామర్శ....**

జగిత్యాల పట్టణానికి చెందిన కృష్ణమూర్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ నాయకులు తదితరులున్నారు.

## పదో తరగతి ఫలితాలపై కలెక్టర్ సంతృప్తి

**-సత్యప్రసాద్ అభినందనలు...**



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 2 :** జగిత్యాల జిల్లా 2025 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో 4 వ స్థానం సాధించిన జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చూపి నందుకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు.అలాగే, తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు నిరాశ పడకూడదని, ఇది ఓ దశ మాత్రమేనని, ప్రయత్నాలు కొనసాగిస్తే విజయం తప్పదని అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులను త్వరలో నిర్వహించే పరీక్షకు సన్నద్ధం చేయాలని అందుకు సరైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఉద్దేశపూర్వకంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈఓ కె రాము కో ఆర్డినేటర్లు సిహెచ్ సత్యనారాయణ.కే రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శంకర జయంతి వేడుకలు





**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురిలో ఆది శంకర భగవత్పా దులు జయంతి ఉత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి.శ్రీశారదా మాత, శంకరాచార్య మందిరంలో ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అనుబంధ దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల శ్రీ ఆదిశంకరాచార్యుల వారికి,శారదా దేవికి మహాన్యాస పూర్వక రుద్రా భిషేకం,అష్టోత్తరం పూజ , మన్యసూక్తం, దుర్గా సూక్తం, పంచోపనిషత్ లతో అభిషేకం , హారతి మంత్రపుష్పం కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించబడినవి.దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు జక్కు రవీందర్ , సభ్యులు కొమురవెల్లి పవన్ కుమార్, స్థంభంకాడి గణేష్, గుడ్ల రవీందర్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , స్థానిక వేదపండితులు పణతుల వెంకటరమణ శర్మ,కాసర్ల వంశీ కృష్ణ, సూపరింటెం డెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,అర్చకులు ద్యావల్ల విశ్వనాథ శర్మ,సాయికుమార్ అభిషేకం పురోహితులు బొజ్జ రాజగోపాల్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించారు.

**రామానుజాచార్య తిరు నక్షత్ర వేడుకలు**

రామానుజుల తిరు నక్షత్రం సందర్భంగా ప్రదాన దేవాలయంలో గల అభిషేకం మండపంలో రామానుజుల వారికి పంచసూక్తంలతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను సాంప్రదాయరీతిలో వైభవంగా నిర్వహించారు.దేవస్థానం వేదపండి తులు రమేష్ శర్మ , ఉపప్రదాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యు లు, సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు చక్రపాణి కిరణ్ కుమార్ , అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్, రాజగోపాల్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ధర్మపురిలో నగర సంకీర్తనం**

మసకబారి పోతున్న హైందవ ధర్మాన్ని పునరుజ్జీవింప చేసి, వేదాలలో, ఉపని షత్తులలో, భగవద్గీతలో ఉన్నవాటి ఉటంకించి, అద్వైత మతాన్ని స్థాపించిన ఆది శంకరుల జీవితం అందరికీ ఆదర్శ మని శ్రీ గాయత్రి నిత్యాన్న సత్రం సంఘం అధ్యక్షులు పాలేపు కోరిడే దత్తాత్రేయ శర్మ ఉద్ఘాటించారు. శు క్రవారం ధర్మపురి క్షేత్రంలో బ్రాహ్మణ నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో శంకర భగవత్పాదులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా దత్తాత్రేయ శర్మ ప్రవచిస్తూ, భారతావనిలో నాలువైపులా తూర్పున జగన్నాథంలో గోవర్ధన మఠం, పడమట ద్వారకలో శారదామఠం,ఉత్తరాన కేదారంలో జ్యోతిర్మఠం,దక్షిణాన శృంగేరీలో శృంగగిరి మఠం నాలుగు మఠాలను స్థాపించారని వివరించారు. ఈ సందర్భంగా శంకర జయంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ పాలేపు దత్రాత్రి, కార్యదర్శి అంబరీషా చార్య, ఇందారపు బండయ్య ఆధ్వర్యంలో తాడూరి బలరామ శర్మ, మధు రామ శర్మ, పెండ్యాల శంకర శర్మ, చంద్ర శేఖర్, పెండ్యాలరవీందర్, కషోజ్జల రాజేశ్వర్ శర్మ, బొజ్జా దత్తాత్రి, కాకెరి గోపాల్, పెద్దంభట్ల నరేందర్, ఇందారపు శంకర్, తాడూరి రఘునాథ్,వొజ్జల ప్రవీణ్ శాస్త్రి, బొర్ర గుండయ్య, జనమంచి రాములు, పురాణపు సాంబ మూర్తి, బావి మురళి,ఓజ్జల పురుషోత్తం, ఇందారపు రాములు తదితర విప్రవరులు పాల్గొన్నారు.అలాగే కామాఖ్య యాత్రలో ఉన్న విప్రోత్తములు గురుస్వామి పెండ్యాల బాలకృష్ణ శర్మ, మధ్యాచారి రాం కిషన్, కొరిడే శంకర్, బావి నరహరి, రాఘవేంద్ర, బొజ్జా శంకర్, పెద్దంభట్ల ప్రకాష్, తదితరులు సాంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# బలహీనవర్గాల బలం రాహుల్ గాంధీ

**-కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు మహేష్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 2 :** బలహీన వర్గాల బలం అధినేత రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ అనుబంధ ఓబీసీ సెల్ జిల్లా అద్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శు క్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా దేశం మొత్తం తిరిగిన రాహుల్ గాంధీ దేశంలో ఉన్న బలహీనవర్గాలకు వారెంతో వారికంత వాటా ఉండాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉన్నప్పుడే బలహీనవర్గాలు బాగుపడతాయని ఆలోచన చేశారని తెలిపారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కులగణన చేసినప్పుడే బలహీనవర్గాలు బాగుపడతాయని ఓబీసీ సెల్ పక్షాన అనేక పోరాటాలను నిర్వహించాలని దిశ నిర్దేశం చేసి పార్లమెంటు వేదికగా కేంద్రాన్ని నిలదేశారని గుర్తు చేశారు. కేంద్రం జనగణన తోపాటు కులగణన నిర్ణయం తీసుకోవడంలో రాహుల్ గాంధీ ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్రంలో కులగణన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఓబీసీ సెల్ పెద్దపల్లి మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, ఓబీసీ సెల్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి తిరుపతి, నాయకులు ఊరేటి మహేష్, సిరి శ్రీనివాస్ దరువుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ అమలు**
**-రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి)మే 02 :** పెద్దపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట మైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారుల ను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డి.సి.పి కరుణాకర్ తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని,అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని,జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసు కోవాలని అన్నారు.లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.రాజీవ్ రహదారిపై అవసరమైన చోట పోలీస్, ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రీప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు.రహదారి పై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్ల తో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పించాలని,జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సి డెంట్ ఏరియాలో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం,ట్రిబుల్ రైడింగ్,మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్,పెద్దపల్లి మున్సిపల్ కమిష నర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్ ,కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్లపై పూల మొక్కలు

**-మున్సిపల్ కమిషనర్**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 02 :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఈరోజు నేషనల్ హైవే నూతన డివైడర్లపై పూల మొక్కలను నాటినారు కమిషనర్ మాట్లాడుతూ నేషనల్ హైవే నూతన డివైడర్ పై 200 వందల పూల మొక్కలు పెట్టించడం జరుగుతుందని తెలిపారు మెట్పల్లి పట్టణంలోని డివైడర్లపై నాటిన మొక్కలను సర్వ సుందరంగా కటింగ్ చేస్తూ వచ్చిపోయే ప్రజలకు ఆకర్షితంగా కనిపించేలా చేస్తున్నామని తెలిపారు ప్రతిరోజు రెండు పూటలా నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టాలని డివైడర్ మధ్యలో పిచ్చి గడ్డిని తొలగించాలని సిబ్బందికి ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో ఏ ఇ తిరుపతి ,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం,అశోక్,నరేష్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణన నిర్ణయంతో బీసీలకు నాయ్యం



**చురకలు విలేఖరి వీణవంక మే 02 :** కులగణన నిర్ణయంతో బీసీలకు నాయ్యం జరుగుతుందని శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేస్తాం అని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం చాలా శుభపరిణామం వారికి మనస్పూర్తిగా యావత్ తెలంగాణ , భారతదేశ ప్రజలు తరపున ధన్యవాదాలు తెలుపుతూ... మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో మోడి చిత్రపటానికి పాల అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు , ఆదిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వినోద్,రవీందర్, భాస్కర్, ఇదునూరి కుమార్, ఉడుత కుమార్, దామోదర్, గోపి, ప్రశాంత్, సదానందం, నాగరాజు, సమ్మయ్య, కోరుకంటి రాజు, రాజబాబు, సురేష్, విజయ్,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి

**-తెలంగాణప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నాసత్యనారాయణరెడ్డి**




**చురకలు విలేఖరి,కరీంనగర్, మే, 02 :** ముల్లోకాలు సంచరించి లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికే యుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వ హించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వం లోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మ రక్షణ, సమాజ సంక్షేమం,లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింప జేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్ట మొదటి కమ్యూనికేటర్,దివ్య జర్నలిస్ట్ నారద మహర్షియేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడు గా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు.దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు.ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం,పాత్రికేయులకే దక్కుతుందన్నారు . ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవు తుందని తెలిపారు. వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధత తో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు. సత్యం, కచ్చితత్వం, నిష్పాక్షికత అనేవి జర్నలిజం నీతికి మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ఆ దిశలో సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయ రంగాన్ని సేవా మార్గంగా ఎంచుకొని తమ రచనలు, వ్యాఖ్యానాల ద్వారా ప్రజల్లో , సమాజంలో చైతన్యం కోసం నిత్యం కృషి చేస్తున్న పాత్రికేయులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కీలకపాత్ర సమాచార రంగానిదేనని , అలాంటి సమాచార వ్యవస్థలో పనిచేస్తున్న పాత్రికేయులందరూ గొప్ప వారన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య , గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్ , విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా , యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు , కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

# పురుమళ్ల శ్రీనివాస్ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నాం

**-నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకుంటాం**
**-పార్టీ పరువు తీసే వారిని ఉపేక్షించం : పిసిసి చీఫ్**
**-పెద్ద సంఖ్యలో హైదరాబాద్ తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు**



**చురకలు విలేఖరి,కరీంనగర్, మే, 02 :** పీసీసీ అధ్యక్షుడితో గాంధీభవన్‌లో భేటి.. శ్రీనివాస్ వ్యవహారంపై సుదీర్ఘంగా చర్చ..గత నెల 28 వతేదీ నాటి ఘటనపై నివేదిక తెప్పించుకొని శ్రీనివాస్ పై చర్యలు తీసుకుంటామని నేతలకు పీసీసీ అధ్యక్షుడి హామీసానుకూలంగా స్పందించిన మహేశ్‌కుమార్ గౌడ్..గత నెల 28వ తేదీన కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమళ్ల శ్రీనివాస్ పరోక్షంగా దూషణలకు దిగిన అంశంపై ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, పార్టీ పరిశీలకులు, ముఖ్యనేతల నుంచి నివేదిక తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు హామీ ఇచ్చారు. పార్టీ పరువు తీసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని,ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.పార్టీ పరువు బజారుకు ఈడ్చే వారిపై, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికార ఒప్పందం చేసుకొని మంత్రి పొన్నం ప్రభాకర్‌పై దూషణలకు దిగుతూ, పార్టీ పరువు తీస్తున్న పురుమళ్లను శ్రీనివాస్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో కరీంనగర్ జిల్లాకు 200 మంది కాంగ్రెస్ ముఖ్యనేతలు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు.కాంగ్రెస్ ముఖ్యనేతలు 200 మంది స్వచ్ఛందంగా మూకుమ్మడిగా సంతకాలు సేకరించి హైదరాబాద్ లోని గాంధీభవన్‌కు తరలివెళ్లారు. వెలిచాల రాజేందర్‌రావు అధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిశారు. మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పురుమళ్ల శ్రీనివాస్‌ను వెంటనే బహిష్కరించాలని, తద్వారా పార్టీని బలోపేతం చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా పురుమళ్ల వ్యవహారంపై పీసీసీ అధ్యక్షుడితో సుదీర్ఘంగా చర్చించారు.గత నెల 28వ తేదీన జరిగిన సమావేశంలో పురుమళ్ల మంత్రి పొన్నంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, దూషణలు, మంత్రిపై అక్కసు వెళ్లగక్కుతున్న వైనం..ఆయనతో పార్టీకి జరుగుతున్న నష్టం.. తదితర అంశాలను ముఖ్యనేతలు మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు.అన్ని విషయాలను పీసీసీ అధ్యక్షుడు ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలతో పీసీసీ అధ్యక్షుడు మాట్లాడారు.పురుమళ్ల వ్యవహారాన్ని పార్టీ నేతల నుంచి తెలుసుకున్నానని, వెలిచాల రాజేందర్ రావు తన దృష్టికి తీసుకొచ్చారని, పూర్తి వివరాలతో నివేదిక తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. మీరు ఏలాంటి ఆందోళన చెందవద్దు.. పార్టీలో అధిష్టానమే సుప్రీం.. వారి ఆదేశాలను పాటించాలని సూచించారు. బహిరంగంగా విమర్శలు చేస్తూ పార్టీ పరువు తీసే వారిని ఉపేక్షించమని, సీనియర్ నేత,మంత్రి పొన్నం ప్రభాకర్‌పై శ్రీనివాస్ వ్యక్తిగతంగా దూషణలకు గడం పద్దతి కాదని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి సానుకూలంగా చర్చించుకుంటే బాగుంటుందని తెలిపారు. ఇలా వ్యవహరించడం బాగా లేదని, శ్రీనివాస్ తీరు సరిగా లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని,మరో వైపు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించారు.

**పురుమళ్ల పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారు..**

**కాంగ్రెస్ ముఖ్యనేతలు..**

పురుమళ్ల శ్రీనివాస్ వ్యవహారం రోజు రోజుకు శృతి మించుతున్నదని, బీజేపీ, బీఆర్ఎస్‌తో మ్యాచ్‌ఫిక్సింగ్ చేసుకొని పార్టీలోనే ప్రతిపక్ష నేతలాగా వ్యవహరిస్తున్న తీరు విస్మయం కలుగుతున్నదని పీసీసీ అధ్యక్షుడి దృష్టికి కాంగ్రెస్ నేతలు తీసుకొచ్చారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పరిస్థితి దారుణంగా మారిందని, శ్రీనివాస్ వ్యవహరిస్తున్న తీరుతో పార్టీ పెద్దలే తలలు పట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు.గత నెల 28వ తేదీ సోమవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సన్నాహక సమావేశం జరిగిందనీ, దీనికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ పరిశీలకులు, ఇతర ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని వివరించారు. పురుమళ్ల శ్రీనివాస్ కుట్రపూరితంగా అలజడి సృష్టించేందుకు హాజరై మంత్రి పొన్నంపై పరోక్షంగా దుర్భాషలాడారని పేర్కొన్నారు. సమావేశానికి వచ్చిన ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకులు, పార్టీ పెద్దల ముందే పార్టీ లైన్ దాటి తమరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. దీంతో అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే శ్రీనివాస్‌పై తిరగబడ్డారని తెలిపారు. ఇప్పటికే పార్టీ పెద్దలు ఆయనకు రెండు సార్లు షోకాజ్ నోటీస్ అందించారని, అయినా ఆయనపై ఏలాంటి చర్య మాత్రం తీసుకోలేదనీ, పట్టపగ్గాల్లేకుండా నీచంగా పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారని విన్నవించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్‌కు శ్రీనివాస్ అమ్ముడు పోయారని ఫిర్యాదు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికార ఒప్పందం చేసుకొని పార్టీకి నష్టం చేకూరుస్తున్నారని, ఇలాంటి వ్యక్తిని వెంటనే పార్టీ నుంచి తక్షణం సస్పెండ్ చేయాలని కోరారు. లేకపోతే కరీంనగర్‌లో పార్టీకి భవిష్యత్ ఉండదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్, పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జనద్ రహమాత్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ పురం రాజేశం, జిల్లా గౌడ్ సంఘ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,తాజామాజీ కార్పొరేటర్లు, నాయకులు ఆకుల నరసన్న నర్మదా, కోటగిరి భూమా గౌడ్, గంట కళ్యాణి శ్రీనివాస్, మల్లికార్జున రాజేందర్, పడిశెట్టి భూమయ్య, పత్తెమ్ మోహన్, మాచర్ల ప్రసాద్, మాజీ ఎంపీపీ సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, జక్కని ఉమాపతి బొమ్మ ఈశ్వర్ గౌడ్, బోనాల మురళి, గడ్డం శ్రీరాములు, మాచర్ల అంజయ్య గౌడ్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, బత్తిని చంద్రయ్య, అనరాసు కుమార్, కుంబాల రాజ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలింతలు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 2 :** బాలింతలు పౌష్కరమైన ఆహారం తీసుకోవాలి అని మహిళా సాధికారిక జిల్లా కోఆర్డినేటర్ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఏ సి డి పి ఓ శ్రీమతి సంపద కుమారి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం మరియు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రతలు, మహిళా చట్టాలపై మరియు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి స్వరూప అంగన్వాడీ టీచర్ శ్రీమతి వినోద మరియు ఐ సి పి ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక మే 02 :** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయగా గ్రామంలో అర్హులైన లబ్ధిదారుల కాకుండా ఇండ్లు ఉన్న వారికి డబల్ బెడ్ రూమ్ జాబితాలో పేరు రావడం తో ఇండ్లు లేని లబ్ధిదారులు శుక్రవారం కోర్కల్ బస్టాండ్ వద్ద ధర్నా రాస్తారోకో చేశారు. అసలైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలని ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ స్పందించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.

# ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు

**-శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 2 :** భారతదేశంలో సనాతన ధర్మాన్ని గురించి ప్రబోధించిన శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు మంథని లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ శీలేశ్వర, సిద్దేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ ఆది శంకరాచార్యుల ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఐదు రోజులుగా స్వామివారికి నిత్య రుద్రాభిషేకం నిర్వహిస్తూ భక్తులు శ్రీ సూక్తం, నమ్మకం చమకం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు దుద్దిళ్ళ మారుతి శర్మ, ఒజ్జల గణేష్, నల్లగొండ మదన గోపాల్ అలాగే ఆలయ పూజారి దహగం రమేష్, వేద పాఠశాల విద్యార్థులు శ్రీ నందన్, చైతన్య, శ్రీవత్సవ, సుమేధ, ప్రసాద్, అశ్విన్ లతోపాటు నల్లగొండ వెంకటేష్ శర్మ, నల్లగొండ హరికృష్ణ, కొల్లారపు దత్తు శర్మ, యజ్ఞంభట్ల శ్రీపాద్, మహావాది శివ, నచ్చుగారి సృజన్, దేవల్ల శైలేష్, గడ్డం గడ్డం రామకృష్ణ, అలాగే సాయంత్రం మంథని పట్టణ పురవీలగుండా భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

**శ్రీ ఆది శంకరాచార్యుల విశిష్టత :**

శంకరులు లేక పోతే ఈ రోజు మనకు సనాతన ధర్మం లేదు. మూడవ యేటనే తండ్రిని కోల్పోయిన శంకరులకు ఐదవ యేట ఉపనయన సంస్కారము జరిగింది. బ్రహ్మచర్య దీక్షలో భాగంగా భిక్షాటనకు వెళ్లిన శంకరులకు ఒక పేద బ్రాహ్మణుని ఇంటి ఇల్లాలు వద్ద ఉసిరికాయ తప్ప ఏమీ దొరకలేదు. ఆమె దుస్థితికి కరిగిన శంకరులు లక్ష్మీదేవిని కనకధారా స్తోత్ర రూపంలో ప్రార్థించగా ఆ తల్లి కరుణించి ఆ ఇంట బంగారు ఉసిరికలు కురిపించి వారి దారిద్ర్యాన్ని పోగొట్టింది. దిన దిన ప్రవర్ధమాన మవుతున్న శంకరులకు మహర్షులు వచ్చి దేశాన్ని ఉద్ధరించాలన్న కర్తవ్యాన్ని గుర్తు చేస్తారు. అప్పుడు తల్లి అనుమతితో సన్యాసం స్వీకరించి శంకరులు భారత దేశ యాత్ర మొదలు పెడుతారు. ఉధ్మృతంగా ప్రవహిస్తున్న నర్మదానదిని తన కమండలములో బంధించిన శంకరులని చూసి ముగ్ధులైన గురువు గారు గోవింద భగవత్పాదులు శంకరులను తన శిష్యునిగా స్వీకరిస్తారు. గోవింద భగవత్పాదులు శంకరులకు వేదవేదాంగాలు ఉపదేశిస్తారు.ఆత్మ, పరమాత్మ ఒక్కటే అన్న అద్వైత సిద్ధాంతాన్ని కూడా శంకరులకు బోధిస్తారు. ఆ సందేశాన్ని ప్రపంచానికి చాటమని శంకరులను ఆశీర్వదించి పంపిస్తారు. సాక్షాత్తు కైలాస శంకరుడు కాలడి శంకరులుగా ఈ భూమి మీదకు అవతరించారు.



# నేడే వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ

**చురకలు విలేఖరి,కరీంనగర్, మే 02 :** కరీంనగర్ పట్టణంలో ఈ నెల 3 తేదీ వాక్ఫ్ బోర్డు బిల్లును పార్లమెంట్లో మరియు రాజ్యసభలో అమలుపరిచిన బిల్లుకు వ్యతిరేకంగా కరీంనగర్ పట్టణంలో ముస్లింల భారీ ఎత్తున ర్యాలీ శనివారం రోజు ఉదయం 10 గంటలకు తెలంగాణ చౌక్ గీతా భవన్ వద్ద నుండి ముస్లిం సోదరులు అందరూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు ఇచ్చిన పిలుపుమేరకు శనివారం రోజు ఉదయం అందరూ ముస్లిం సోదరులు అన్ని రాజకీయ పార్టీ నాయకులు అన్ని జమాత్ లకు సంబంధించిన నాయకులు అన్ని మసీద్ ఈద్గాలకు సంబంధించిన అధ్యక్షులు కమిటీ



సభ్యులు ప్రతి ఒక్క ముస్లిం సోదరులు ఈ ఒక్క రేపు శనివారం రోజు వాక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా భారీ ఎత్తున నిరసన ర్యాలీలో ప్రశాంత వాతావరణంలో అందరూ తెలంగాణ చౌక్ గీతా భవన్ వద్ద నుండి అందరూ పాదయాత్రగా బయలుదేరాలి ఈ యొక్క కార్యక్రమానికి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు కదిలి రావాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణం ముస్లిం సోదరులకు శుక్రవారం నమాజు తర్వాత పిలుపు ఇచ్చారు కనుక రేపటి శనివారం రోజు భారీ ఎత్తున ముస్లింలు వాక్ఫ్ బోర్డు బిల్లును కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన దానికి వ్యతిరేకంగా నిరసనముగా భారీ ఎత్తున నిరసన ర్యాలీని అందరూ ముస్లిం సోదరులు విజయవంతం చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ముస్లిం సోదరులకు పిలుపు ఇచ్చారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాక్ఫ్ బోర్డు బిల్లును వెంటనే తిరిగి రద్దు పరచాలని భారతదేశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కేంద్ర హెూంశాఖ మంత్రివర్యులు అమిత్ షా తోపాటు కేంద్ర మైనార్టీ శాఖ మంత్రి లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారిని విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు

# ఆదర్శ దంపతుల స్ఫూర్తిదాయకమైన నిర్ణయం

**- మరణానంతరం నేత్ర, అవయవదానంకు అంగీకారం**
**- కూతురు పుట్టిన రోజున ప్రకటించిన తల్లిదండ్రులు**
**- దంపతులను అభినందించిన సదాశయ ఫౌండేషన్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 2 :**

గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన సింగరేణి కాంట్రాక్టర్ కట్ల లక్ష్మీనారాయణ,ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆయన భార్య కట్ల స్వరూప దంపతులు శుక్రవారం స్ఫూర్తిదాయక మైన నిర్ణయాన్ని తీసుకున్నారు.వారి కూతురు శ్రీమేధ పుట్టినరోజు సందర్భంగా దంపతులు ఇద్దరూ తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలను దానాలను చేస్తామని అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో, గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీ హెచ్ లింగమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసుకు దంపతులు వారి అంగీకార పత్రాలను అంద జేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ...దంపతులు తీసుకున్న నిర్ణయం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంద కొనియాడారు.మరణానంతరం నేత్రాలు ,అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం దంపతులకు అభినందన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సదాశయ ప్రతినిధులు తాడబోయిన రాములు, సరోజన, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు శశికళ, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నాగుల శంకర్, సుందర్, దబ్బటి శంకర్, కుటుంబ సభ్యులు సమ్మక్క, చంద్రశేఖర్, స్రవంతి, సాహితీ, ప్రవీణ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**-టోల్ ఫ్రీ నంబర్ 1912ను సద్వినియోగం చేసుకోవాలి**
**-టీజీఎన్పీడిసిఎల్ ఎస్ఈ సాలియా నాయక్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 :** విద్యుత్ వినియోగదారులకు, రైతులకు మరింత చేరువై వారికి మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, విద్యుత్ ప్రమాదాల నివారణకు వారిలో అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ మే 1 నుండి 7 వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, జీరో విద్యుత్ ప్రమాదాల లక్షంగా సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ ఆధికారులు సేఫ్టీ అధికారులు నియమించి వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కల్పించి వినియోగదారుల్లో చైతన్యం కలిపిస్తున్నామని వివరించారు. రైతులు , వినియోగదారులు ఎట్టి పరిస్థితిల్లో సంస్థ చేయవలసిన విద్యుత్ పనులు స్వంగా చేయకూడదని తెలిపారు. తెగి పడిన,వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు మరియు గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి తెలియజేయాల న్నారు. బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని,తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచన్నారు.ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించాలన్నారు. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడంవలనషాక్కు గురై చనిపోతున్నారని, దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరారు.ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదని, షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమన్నారు. వినియోగదారుల గృహాల లోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల,నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/ మోటార్ స్టార్టర్ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయన్నారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని,ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదని, వ్యవసాయ పంపు సెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయాలని, విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయన్నారు.ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరమని, ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చన్నారు.గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ లను సంప్రదించి వారి సేవలను పొందాలన్నారు.

# ప్రభాకర్ పాస్టర్ మృతి తీరనిలోటు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) మే 2 :** మంథని నియోజకవర్గ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ వల్లూరి ప్రభాకర్ మృతి క్రైస్తవ సమాజానికి తీరనిలోటని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ పేర్కొన్నారు. మంథని పట్టణానికి చెందిన సీయోను ప్రార్థన మందిరంలో గత 15 సంవత్సరాలుగా క్రైస్తవ మనిచర్యలో కొనసాగుతున్నా పాస్టర్ వల్లూరి ప్రభాకర్ గురువారం ఆకస్మికంగా మృతి చెందాదని ఆయన తెలిపారు. ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా మంథని ఫీల్డ్ చైర్మన్ గా, సువార్త సహవాస సంఘాల కోశాధికారి గా, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు గా వివిధ క్రైస్తవ సంఘాలకు నాయకత్వం వహిస్తూ సేవలు అందిస్తున్నారని ఆయనను కొనియాడారు. శుక్రవారం భువనగిరిలో జరిగిన అంతిమయాత్ర కార్యక్రమంలో మంథని నియోజకవర్గంలో నుండి పాస్టర్ లు, సంఘ పెద్దలు, విశ్వాసులు పెద్ద ఎత్తున హాజరయి అయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.

# ఔదార్యాన్ని చాటుకున్న భీమ్ యువత



**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట మే 02 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని దుమాల గ్రామానికి చెందిన నీరంక లత ( కొర్రి స్వప్న) గత కొన్ని రోజులుగా క్యాన్సర్ బారినపడి అనారోగ్యం తో బాధపడుతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న భీమ్ యువత సభ్యులు శుక్రవారం రోజున వారి ఇంటికి వెళ్లి 12,000/- రూపాయల నగదు ని మరియు 50 కిలోల రైస్ బ్యాగ్ ను అందించి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో భీమ్ యువత సభ్యులు గడ్డం జితేందర్, లింగాల సందీప్, ఈసరి కిరణ్, మంగురపు నిఖిల్,గడ్డం వెంకటేష్, కొత్త అరుణ్, బురక రాజు, రేసు మనోజ్, ఈసరి ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్,టెన్త్ క్లాస్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 02 :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు తాజా మాజీ సర్పంచ్ ముక్క శంకర్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మనించి గిఫ్ట్‌లు ఇచ్చి అభినందించారు.ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు అభినందించారు.అలాగే ఎర్పు ల భాగ్య కు 17000 రూపాయల సి ఎంఆ, ర్ ఎఫ్ చెక్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరి బాపురెడ్డి పాతూరి బూపాల్ రెడ్డి నామిలకొండ బాబు కాటికే రవి కల్లూరి సురేందర్ రెడ్డి మహిళా సంగం అధ్యక్షురాలు నాంపల్లి మంజుల దండెం నర్సిలు సుధమళ్ళ శ్రీనివాస్ విద్యార్థులు వారి తల్లి తద్రులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టం రద్దుకై ముస్లింల ర్యాలీ

## -వక్ఫ్ బోర్డు కొత్త చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి








**చురకలు ప్రతినిధి కోరుట్ల,మే 02 :** కోరుట్ల లో వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ముస్లిం మత పెద్దలు,యువత,సీపీఐ జిల్లా నాయకుడు డిమాండ్ చేస్తూ భారీగా ర్యాలీ చేపట్టారు.ఈ మేరకు శుక్రవారం శు క్రవారం జుమ్మా నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు భారీగా జాతీయ రహదారిపై శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ లోని రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, సెక్యులరిస్టు, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, స్థానిక ఆర్డీవో జీవాకర్ లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు అన్వర్ సిద్దిఖీ,వసీం, సీపీఐ నాయకుడు తిరుపతి నాయక్ లు మాట్లాడుతూ భారతదేశంలో ముస్లింల హక్కులను హరిస్తున్నారని,ముస్లింలు వారి అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకు న్న వక్ఫ్ భూములను, ఆస్తులను చట్టం రూపంలో ప్రభుత్వం దోచుకోవటానికి తెరతీసిందనిఅన్నారు. ముస్లింలకు ఇబ్బంది కలిగించే విషయముగాను, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఇవ్వబడినటు వంటి మత స్వేచ్ఛని మత కార్యకలా పాల విషయంలో కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకోవడం సరికాదని అన్నారు.లౌకిక దేశమైన భారత దేశము అన్ని మతాలకు సోదర భావాన్ని కల్పించేఅత్యున్నత దేశమని ఈ దేశంలో హిందూ ముస్లింలు భాయ్ భాయ్గా ఉంటున్న తరుణంలో ఇలాంటి సున్నితమైన అంశాల పట్లచట్టాలను తీసుకుని వచ్చి ముస్లిం సమాజంలో భయాందోళనలురేకెత్తించే విధంగా ఉన్న ఈ చట్టాన్ని తామంతా వ్యతిరేకిస్తున్నా మని ముస్లిం సోదరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకుడు తిరుపతి నాయక్,ముస్లిం సోదరులు అన్వర్ సిద్దిఖీ,ఎండి.వసీమ్, ఎండి. నాయిమ్,సయ్యద్ ఫాయిమ్, రహీం, మహ్మద్ రఫీ,సోహేల్,అబ్దుల్ రబ్, అనాస్,నజీబ్ ఉల్లా,అతీఖ్, రియాజ్, మసీ, అబూబకర్ సిద్దిఖీ,జావీద్, ఫారూఖ్, వకీల్, యూసుఫ్, జాబ్రీ, అబ్దుల్ బాఫీ, అబ్దుల్ హదీ, అబ్దుల్ అలీమ్, తహ, లతీఫ్, శంషుద్దీన్, చాంద్,జమీల్,సుజాయిత్ అలీ, మజీద్ కమిటీసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.





# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

## -చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (చెన్నూరు) మే 2 :** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ మేరకు ఆయన స్పందించారు వరి మామిడి మిర్చి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఆయన తెలుసుకొని జిల్లా అధికారులను తక్షణమే సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన పరిహారం వందేల చర్యలు తీసుకుంటామని వివేకన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన గురి కాకుండా ఉండేందుకు భరోసా కల్పిస్తున్నానని మాట ఇచ్చారు. దీంతో జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఈ రైతుకు కూడా నష్టపోకుండా చూసుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పైనే ఉందని అన్నారు పూర్తి స్థాయిలో న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తానని అన్నారు.

# అజీమ్‌ను సన్మానించిన సుజిత్ రావు



**చురకలు విలేఖరి,మెట్ పల్లి, మే, 02 :** మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టీయూడబ్ల్యూజే ఐజేయు) ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ జన్మదినం సందర్భం గా టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఘనంగా సన్మానించారు. శు క్రవారం సుజిత్ రావు నివాసంలో అజీమ్ ను శాలువా తో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా,ఖుతుబ్ జాని,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,మాజీ ఎంపీటీసీ రాములు, బైండ్ల శ్రీకాంత్, పరుశరామ్,మొగిలి రాజేందర్, వెంకటేష్,పొట్ట రేవంత్,యండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల టౌన్ సీఐని అభినందించిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 :** జగిత్యాల పట్టణ సీఐ వేణు గోపాల్ ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి ప్రశంసాపత్రం అందించారు. ఇటీవలే జరిగిన ఓ దొంగతనం కేసును తక్కువ సమయంలో ఛేదించడంతో జగిత్యాల పట్టణ సీఐ వేణు గోపాల్ ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినం దించి ప్రశంసాపత్రం అందించారు.

# న్యాయవాదుల సంక్షేమం కోసమే బార్ కౌన్సిల్

**చురకలు విలేఖరి,మెట్ పల్లి, ఏప్రిల్, 02 :** రాష్ట్రం లోని న్యాయవాదుల అందరి సంక్షేమం కోసమే తెలంగాణ బార్ కౌన్సిల్ ఉందని బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కుంచ సునీల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదుల సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ గూర్చి కొత్తగా ఎబిబిఈ పాస్ అయినా వారితో పాటు, మిగతా సీనియర్ న్యాయవాదులు కూడా ప్రతి ఐదు సంవత్సరాలు కోసం రెన్యూవల్ చేసుకోవాలన్నారు. 35 సంవత్సరాలు లోపు గల న్యాయవాదులు అందరూ వెల్ఫేర్ ఫండ్ చెల్లించి భవిష్యత్ లాభలకి అర్హత పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రామ్ దాస్, కోశాధికారి పడిగెల శ్రీనివాస్, కాల్చరల్ కార్యదర్శి యం. సుమలత, అడిషనల్ పిపి చెర్లపల్లి ఆనంద్ గౌడ్, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు నర్సాగౌడ్, శేఖర్, గంగాధర్, గోపి, వెంకటేష్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

